తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
09 ఆగష్టు 2025
పేజీలు : 8

# అన్నాచెల్లెల్ల ప్రేమకు ప్రతిరూపం



# 'రక్షా' బంధం

**రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహొత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహొన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. అది చాలా ఉత్సాహంతో జరుపుకుంటూరు.**

**(జనంసాక్షి):**
పూర్వం దేవతలకు, రాక్షసులకు జరిగిన ఒక యుద్ధంలో రాక్షసుల ధాటికి దేవతలు తట్టుకోలేకపోయారు. అప్పుడు తన భర్త అయిన దేవేంద్రుడు గెలవాలన్న గట్టి కోరికతో ఇంద్రుని భార్య అయిన శచీదేవి, ఇంద్రునికి రక్ష కట్టింది. ఆమె కట్టిన 'రక్ష' మహిమ చేత ఇంద్రుడు రాక్షసులపై విజయం సాధించాడు. అందువల్ల శ్రావణ పౌర్ణిమ 'రక్షా పూర్ణిమ'గా ప్రసిద్ధి గాంచిందని ధర్మరాజుకు శ్రీ కృష్ణుడు చెప్పినట్టుగా భవిష్యోత్తర పురాణంలో కనిపిస్తుంది.

**రాఖీపౌర్ణమి చరిత్ర: ద్రౌపది -శ్రీకృష్ణుని బంధం**
ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

**హయగ్రీవావతారం**
శ్రీ మహావిష్ణువు విజయగాధా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది ఆమె సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది.
ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన మిగతా 11లో

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలి
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి..
- నగరంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత కల్పించాలి..
- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక జనరల్ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనం నిర్మాణం పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్యాలయం ను మిగతా 11లో

# వర్తకులు, వినియోగదారుల కోసమే రైతు బజార్

- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- నగరంలోని రైతు బజార్లు, బస్తీ దవాఖానలను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) : రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, వినియోగదారులకు నేరుగా తక్కువ ధరలకే కూరగాయలు, పండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లను వర్తకులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రైతు బజార్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వీటితో పాటు హమాల్ వాడి లోని వీధి వ్యాపారుల వర్తక సముదాయం, పాత గంజులో కొనసాగుతున్న మార్కెట్ లను, ఖలీల్ వాడిలో నిర్మితం అవుతున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాన్ని పరిశీలించారు. చాలా చోట్ల రైతు బజార్లను కూరగాయల విక్రేతలు వినియోగించడం లేదని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను ఆరా తీశారు. వినియోగదారులు రైతు బజార్ల లోపలికి రావడం లేదని, రోడ్లకు ఆనుకుని ఇరువైపుల గల దుకాణాల నుండే కూరగాయలు



కొంటున్నారని, దీనివల్ల తాము కూడా రోడ్ల పక్కన అమ్మకాలు జరపాల్సి వస్తోందని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే, రోడ్ల పక్కన విక్రయాలు జరపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లను వినియోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కూరగాయలు, పండ్ల విక్రేతలు అందరూ రోడ్ల పక్కన కాకుండా రైతు బజార్ లలో అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు అమ్మకాలు, నాణ్యత, శుభ్రత వంటివి పాటిస్తూ, అందరూ రైతు బజార్లలోనే విక్రయాలు జరిపితే, వినియోగదారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ వసతులు మిగతా11లో

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా

### వరలక్ష్మీ వ్రతం - రాఖీ పండుగ



**గోదావరిఖని, జనంసాక్షి** :స్థానిక సప్తగిరి కాలనీ లోని శ్రీచైతన్య పాఠ శాల లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం మరియు రాఖీ పం డుగలను ఘనంగా నిర్వ హిం చారు. పాఠశాల ఆవ రణ పూలతో, రంగవల్లులతో అలంకరించబడింది. విద్యార్థులు సాంప్ర దాయ వేషధారణలో హాజరై పండుగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకున్నారు. వరలక్ష్మీ వ్రతం పూజలో విద్యార్థులు భక్తితో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు.పండుగల ప్రాముఖ్యతపై పాఠ శాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "మన సంప్రదాయాలు, సంస్కృతి తరతరాలకి చేరవేయడం అందరి బాధ్యత. ఇలాంటి పండుగలు ఐక్యత, ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, డీన్ వెంకటస్వామి, ఇన్‌ఛార్జ్‌లు అనిల్, తస్లీం, స్వప్న పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఉత్సాహం, నవ్వులు, ఆనంద కిలకిలాలు పాఠశాల ప్రాంగణం అంతా మారుమ్రోగించాయి. ఈ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన ప్రగతి పాఠశాల విద్యార్థులు



**రాయికల్ ఆగస్టు 8 (జనం సాక్షి):** రాయి కల్ పట్టణానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యా ర్థు లు రక్షాబంధన్ సం దర్భంగా ప్రత్యే క కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థి నిలు రాయికల్‌లోని రక్షకబట నిలయం,ఎమ్మార్వో కార్యా లయం, ఎంపీడీవో కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాల యాలను సందర్శించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా విద్యా ర్థులు సైనికుల పట్ల, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరి చారు. రాఖీలు కడుతూ అందరికీ రక్షణ మరియు స్నేహ బంధం అనే సందేశాన్ని చేరవేశారు. నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష... మనిద్దరం కలిసి దేశానికి,ధర్మానికి రక్ష అని అంటూ అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, దేశభక్తి, నైతిక విలువల పట్ల అంకితభావంతో ఎదగాలని ఆశించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాప కులు, నిర్వాహకులు సమర్థవంతంగా ఏర్పాటుచేశారు. పాఠశాల యాజ మాన్యం మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఈ తరహా కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంతి హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు



**ఆర్మూర్, ఆగస్టు 8 ( జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ కాంతి హై స్కూల్ లో రాఖీ పౌర్ణిమ సందర్భంగా రక్షాబంధన్ వేడుక నిర్వహించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విద్యార్థులందరికీ విద్యార్థినిలు రాఖీలు కట్టి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు,ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం రాఖీ పండుగ అంటే సోదర సోదరీ మణుల మధ్య బంధానికి నిదర్శనంగా పండుగను జరుపుకోవడం జరుగు తుందన్నారు.పాఠశాల డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ (రాఖీ పండుగ) యొక్క విశిష్టతను తెలుసుకోవడం వల్ల విద్యార్థిని విద్యార్థుల మధ్య సోదరా సోదరీమణుల భావం, బాధ్యతను తెలుపుతుందన్నారు.ప్రతి సంవత్సరం రక్షాబంధన్ (రాఖీ పండుగ) ను నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపా ధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం





**పిట్లం,ఆగస్ట్08,(జనంసాక్షి)** మండల కేంద్రంలో గల క మ్యూనిటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి నట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎస్.వి కిషన్ తెలిపా రు.ఈ శిబిరంలో అప్తలమిక్ హరికిషన్ 65మందిని పరీక్షించి,ఐవోల్ కోసం బోధన్ కంటి ఆసుపత్రికి 8మందిని పంపగా,ఇద్దరిని హైదరాబాద్ సరోజిని కంటి ఆసుపత్రికి రిఫర్ చేయగా,19మందికి కంటి అద్దాలు తీసుకోవాలని సూచిం చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బాలు,వైద్యులు అర్జున్,హరీశ్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :** జిల్లా కేంద్ర ంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సం దర్భంగా సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీ లించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్వి క్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**పిట్లం,ఆగస్ట్08,(జనం సాక్షి)** మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి పేకాట ఆడు తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు.పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకుని వారి వద్ద నుండి 4320 రూపాయలు,సేల్ ఫోన్లు,కారు ,ద్వి చక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రాజు తెలిపారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యా లపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలలో భాగం గా నిర్వహించే విభజన గాయల స్మృతి దినం, హర్ ఘర్ తిరంగా,యాత్రల అం శంపై బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కార్యశాల నిర్వహించడం జరిగిం ది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవే యాలని, ఇందుకోసం ప్రజలను జాగృత పరచాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితమైన భారత స్వాతంత్ర ఉద్యమం గురించి నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించాలన్నారు. ఈ నెల 13,14 లలో ప్రతి మండలం, గ్రామంలో తిరంగా యాత్ర లు చేయాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జండా ను అందజేయాలని అన్నారు. ఆగస్ట్ 14 న భారత్, పాకిస్థాన్ దేశాలు రెండుగా విభజించబడిన నాటి గాయాలు వివరించాలని అన్నారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శు భ్రపరిచి ప్రాంగణం అంతా శుభ్రం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణ తార, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, కార్యక్రమ కన్వీనర్ వెంకటేష్, నాయకులు కిషన్ రావు, మోటూరి శ్రీకాంత్ , వేణు, నరేందర్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, రవీందర్, రాజగోపాల్, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన నవనాథపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గం



**ఆర్మూర్, ఆగష్టు 08 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఆర్డీఓ కారా ్యలయంలో ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాళవీయను అయన ఛాంబర్ లో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు ఉపాధ్యక్షుడు గంధం చిరంజీవి.కోశాధికారి లిక్కి శ్రావణ్.సంయుక్త కార్యదర్శి,పికిలివంటి ముఖేష్. సలహాదారులు బి.మహేష్.శికారి శ్రీనివాస్ లు ఉన్నారు.

## సింగరేణి జీడికే పదకొండవ గని సందర్శన



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి అర్జీ 1 ఏరియా జి.డి.కె 11ఇంక్లైన్ గనికి సిహెచ్. వేణు హైడ్రోలోజిస్ట్, పి.సుజాత హైడ్రో జియోలోజిస్ట్ భూ గర్భజల శాఖ పెద్దపల్లి జీడీకే 11వ గని, పెద్దంపేట షాఫ్ట్ భూగర్భ గని యొక్క భూగర్భ జలలను పరిశీలించడం జరిగింది. మొదట గని ఏజెంట్ కార్యాలయం నందు గని లోని వివిధ సీమ్ ల ప్యానెల్, గని ప్లాన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి ఆంజనేయ ప్ర సాద్, గని ఏజెంట్ సి. శ్రీనివాస్,గని పర్యావరణ అధికారి ఎస్.కె. వాసీమక్రం, పిట్ ఇంజనీర్ డి.రాకేష్ పాల్గొన్నారు.

## మల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



**నిజంసాగర్ఆగస్టు8 (జనంసాక్షి)**నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో నూతనంగా ని ర్వహిస్తున్నటువంటి ఇంది రమ్మ ఇళ్లను శుక్రవా రం నాడు ఎంపీడీవో గంగాధర్ గ్రామస్తులతో కలిసి ప్రాం ఒభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణాలు ఉండాలని అన్నారు. మల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ పూర్తయిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల ను సందర్శించారు. మెనూ ప్రకారం పౌలు ఆహారాన్ని అందించారని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది అంజయ్య, బుడిమే శ్రీనివాస్, గొల్ల హనుమాన్లు, బింగి శేఖర్, బుడిమి మైసయ్య, చాకలి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ఆర్మూర్,ఆగస్టు 8 ( జనంసాక్షి)**ఆర్మూర్ మండలం మామిడిపల్లి గౌడ సం ఘం ఆధ్వర్యంలో జిల్లా గౌడ యువసేన సంఘ ప్రతినిధులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. జిల్లా గౌడ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కి మామిడిపల్లి గౌడ సంఘాన్ని తిరుమల గార్డెన్ లో జరిగే జయంతి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానాన్ని అందించారు.జిల్లా యువసేన సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా గౌడ యువసేన కార్యవర్గం కోరారు.



# నేడు రక్షాబంధన్, కుడి చేతికి రక్ష ఎందుకు కడుతారు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనం సాక్షి)**రక్ష అంటే రక్షణ .బంధన్ అంటే సంబంధం అందుకే ఈ పండుగకు రక్షాబంధనం పేరు వచ్చింది సోదరి తన సోదరుని చేతికి పవిత్రమైన దారంకట్టేటప్పుడు దీర్ఘాయువు శ్రేయస్సు కోసం ప్రార్థిస్తుంది. సోదరుల సురక్షితమైన సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఈ పండుగ ఉద్దేశం సోదరులు జీవితాంతం రక్షణగా ఉంటారని దీని ప్రమోద్దేశం. అయితే కుడి చేతికే రాఖీ కట్టడానికి కొన్ని కారణాలు ఉన్నాయి హిందూ మతంలో ఎడమ చేతికి చెడు అనే అర్థం ఉంది అశుభంగా పరిగణిస్తారు అయితే ఇది మూఢనకం నమ్మకం అని కొందరు అను కుంటారు కానీ దీనికి ఆధ్యాత్మికంగా సైన్స్ పరంగా కూడా కొన్ని కారణాలు ఉన్నాయి. భారతీయులు ఎడమచేతిని శుభ్రపరచే ప్రయోజనాల కోసం వినియోగిస్తారు.హిందువులు చెప్పుకునే సవ్య, అపసవ్య, విశాల ప్రకారం సవ్య దిశ విశ్వాసానికి అనుగుణంగా ఉంటుంది.అపసవ్య దిశ నెగిటివ్ ఎనర్జీగా భావిస్తారు. తమిళ సాహిత్యంలో కుడి చేతికి రాఖీ ఎందుకు ఎందుకు కట్టాలోఒకకారణం ఉంది.పులులు సాధారణంగా ఎడమవైపు కాకుండా కుడివైపున పడే వేటను మాత్రమే తింటాయి తమిళ సంస్కృతిలో కుడివైపు ఎడమ కంటే ఎక్కువ బరువు ఉంటుంది చాలా సంస్కృతు లలో భాషల్లో కుడిని అదృష్టం గాను,ఏడుమను దురదృష్టం గాను భావిస్తారు ఆయుర్వేద శాస్త్రం ప్రకారం కుడి చేతికి బందదనం కట్టడం ద్వారా మాత పిత్త కాపం నియంత్రణ లో ఉంటాయని చెబుతారు ఆయుర్వేద నిపుణులు సోదరి రాఖీ కట్టినప్పుడు ఈ మూడు శరీరంశాలు క్రమబద్ధీ కరించబడి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నాడీ శాస్త్రం ప్రకారం మానవ శరీరం లో ఇడా,పింగళ, సుషూమన, ఈ మూడింటిలో పింగళి నాడి కుడివైపున ఉంటుంది ఇది పురుషత్వంతో ప్సంబంధం కలిగి ఉంటుంది మగవారిలో పింగళి నాడు చైతన్యవంతం అయితే పురుషాధిక్యత ఎక్కువగా ఉంటుంది అందుకే సోదరులు కుడి చేతికి రాఖీ కట్టాలి అని చెప్తారు సోదరుడి మణికట్టుపై రాఖీ కట్టేటప్పుడు సోదరీమణులు జపించవలసిన మంత్రం యేన బద్ధో బలి రాజా దానవేంద్రో మహాబలః తెనత్వామభి బధ్నమి రక్షే మా చల మాచల!

# ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :**ఎన్నికల కమిషన్ పక్షపాతాన్ని వీడి, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పులాంగు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్నికల కమిషన్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల కమిషన్ వైఖరిని నిరసిస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఓట్లు పడతాయనుకున్న వారి పేర్లను ఓటర్ లిస్ట్ ల నుండి తొలగించటం ప్రధానంగా మైనార్టీలు, దళితుల, ఓట్లనే ఎక్కువగా తొలగించారని గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా 40 నియోజకవర్గాల వరకు ఇదే విధానాన్ని అనుసరించి తప్పుడు పద్ధతుల్లో అధికారంలోకి రావడం జరిగిందని, ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 64 లక్షల పైగా ఓటర్లను తొలగించటం ఏ విధంగా ప్రజాస్వామ్య పరిరక్షణ అవుతుందో ఆలోచించాలని, ఈ వైఖరి వలన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆయన విమర్శించారు. బిజెపి తప్పుడు పద్ధతుల్లో అధికారంలోకి రావాలని ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తీసుకురావడం దానికి ఎన్నికల కమిషన్ తలగొట్టం సరైంది కాదని, ఈ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చి రాబోయే కాలంలో ఏక చక్రాధిపత్యంగా ఎన్నికలు లేకుండా అధికారంలో కొనసాగాలని కుట్ర బిజెపి చేస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని లౌకికవాద విలువలను తుంగలో తొక్కటానికి బిజెపి అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తుందని, దీని మూలంగా భారత రాజ్యాంగ విలువలు పోయి నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉన్నదని అందువల్ల ఎన్నికల కమిషన్ తన స్వతంత్రతను కాపాడుకొని అక్రమంగా తొలగించిన ఓటర్లను జాబితాలో చేర్చి అక్రమాలు జరిగిన నియోజకవర్గాల్లో విచారణ జరిపి దోషులను శిక్షించాలని, లేనియెడల ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని ఎన్నికల కమిషన్ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నాయకులు శంకర్ గౌడ్, వెంకటేష్, కమిటీ సభ్యులు నన్నేసాబ్, సుజాత, సురేష్, విగ్నేష్, సభ్యులు కటారి రాములు, నల్వాల నరసయ్య, మరియు పార్టీ కార్యకర్తలు కృష్ణ, రాజు, నరసయ్య, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ వలలో పడి లక్షరూపాయల లూటి

## ఫేక్ లింక్ జాగ్రత్త ఎస్ఐ ఆంజనేయులు




**గాంధారి, ఆగస్టు8 (జనం సాక్షి)**గాంధారి మండలం గండివేట తాం డా గ్రామానికి చెందిన సభావాత్ అనిల్ అనే వ్యక్తి యొక్క వాట్సాప్ కు గుర్తుతెలియని వ్యక్తి పరిచయమై తక్కువ డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని ఒక లింకు రాగా అనిల్ ఆ గుర్తు తెలియని వ్యక్తితో వాట్సఅప్ కాల్ మాట్లాడుతూ డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయగా, అనిల్ అకౌంట్ నుంచి లక్షల రూపాయలు సైబర్ నేరస్థుడు లూటి చేస్తున్నారు. వెంటనే అప్రమత్తమైన అనిల్ 1930 కి ఫోన్ చేసి గాంధారి పీఎస్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వనైనది. మొబైల్ ఫోను, ఇంటర్నెట్ వాడే వ్యక్తులు, అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని, గుర్తు తెలియని వ్యక్తి నుంచి గాని, అపరిచిత వ్యక్తుల నుంచి గాని వచ్చిన ఫేక్ అప్ లు, ఫేక్ లింకు గాని, ఓపెన్ చేయ వద్దని గాంధారి మండల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరిం చడమైనది.

# సాయిబాబా ఆలయంలో చోరీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :**నిజామాబాద్ నగరంలోని దుబ్బ రాజీవ్ నగర్ లో గల సాయి బాబా ఆలయంలో చోరీ జరిగిం ది. గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ఆలయం ప్రధాన ద్వారం తాళాలు పగ లగొట్టి గుడిలో చోరీకి పాల్ప డ్డారు. గర్భగుడిలోని 30 తులా ల వెండి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి గుడిలో చోరీకి పాల్పడ్డారు. గర్భగుడిలోని 30 తులాల వెండి కిరీటం, నాలుగు కిలోల ఇత్తడి సాయిబాబా విగ్రహం, ఇతర సామాగ్రి తో పాటు ఇంటెక్స్ సౌండ్ బాక్స్ ను ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారంతో మూడో టౌన్ పోలీస్ లకు సమాచార అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు

# ప్రారంభమైన ఎల్ పీజీ గ్యాస్ మ్యానిడేటరీ సర్వే

## - వినిగదారులు సహకరించాలి..

## - శ్రీమయి గ్యాస్ మేనేజర్ మదసుధన్ రెడ్డి..



**రామగుండం, జనంసాక్షి :**గోదావరిఖనిలోని శ్రీమయి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో. ఎల్ పీజీ గ్యాస్ మ్యానిడేటరీ ఇన్స్పెక్షన్ జరుగుతుందని. ఇందుకు ఐఓసిఎల్ మెకానికల్ టెక్నిషన్లు ఇంటింటా సర్వే చేస్తారని.ఎల్ పీజీ గ్యాస్ వినియోగదారులు మా బృందానికి సహకరించాలని. శ్రీమయి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ మదసుధన్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో కోరారు .కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం. నాచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు. ఐఓసిఎల్ ఎల్ పీజీ గ్యాస్ వాడుతున్న కస్టమర్లకు గ్యాస్ వాడుతున్న వినియోగం పై సర్వే చేసేందుకు ఆదేశాలు జారీ చేసిందని. ఈ విషయమై జిల్లా సివిల్ సప్లయ్ అధికారికి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లకు వినతిపత్రాలు సైతం ఇచ్చామని అన్నారు. పరిశీలనకు వచ్చిన టెక్నీషియన్ లకు ఆధార్. ఈకేవైసి. ఓటీపీ నంబర్ చెప్పాలని. రూ 236 చెల్లించి జీఎస్టీ ఛార్జ్ తో కలిపి ఇచ్చే బిల్ రిసిప్ట్ ను వినియోగదారులు భద్ర పరుచుకోవాలని సూచిం చారు. సిలిండర్ వాడే విధానంపై టెక్నీషియన్ లు అవగాహన కల్పిస్తారని. ఎలాంటి అనుమానాలు ఉన్న ఈబృందంద్వారా అడిగి తెలుసుకోవచ్చనితెలిపారు.ఎల్పిజీగ్యాస్ కస్టమర్లు సహకరించాలని కోరారు.

# మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి రాములు



**మేడిపల్లి, ఆగస్టు 8 (జనంసాక్షి):** మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ భవనం ను మరి యు స్టేషన్ రికార్డు లను పరిశీలించి సిబ్బంది కి దిశా నిర్దేశం చేస్తూ నేరాల నియంత్రణలో చురుకుగా పనిచే యా లని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పోలీస్ డిపార్ట్మెంట్ విలువలను పెంపొందించాలని చెబుతూ రాబోవు గణేష్ నవరాత్రులల్లో మరియు లోకల్ బాడీ ఎన్నికల్లో సమర్థవంతమైన విధులు నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తేవాలని, బ్లూకోల్ట్ పెట్రో కారు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ కోరుట్ల సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కోరుట్ల ఎస్సై చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

## కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్య శిభిరం

## మండల వైద్యాధికారి సారియా అంజుం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 08,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్షియల్ (ఈఎంఆర్ఎస్)లో విద్యార్థులకు శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి రజిత ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహంచినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుం తెలిపారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కలుషిత ఆహారంతో విద్యార్థులకు జ్వరాలు రాలేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దన్నారు. కొంత మంది విద్యార్థులకు జలుబు, దగ్గు సమస్యలు ఉన్నాయని డాక్టర్ సారియా అంజుం నిర్ధారించారు. 63 మంది పిల్లల్లకు పరీక్షించి మందులు పంపిణి చేశామన్నారు. అనుమానిత 4గురు పిల్లలకు రక్తపునా మూనాలు సేకరించి ఆర్డిటి చేయగా అదికూడా వైరల్ పీవర్ అని అన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని వేడి వేడి ఆహారాన్ని తినాలని సూచించారు. విద్యాలయం ఆవరణలో నీటి నిలువలు లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి సూచించారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో కూడిన జ్వరాలు లేవని డాక్టర్ స్పష్టం చేశారు. ఈ వైద్య శిభిరంలో సూపర్‌వైజర్ ఎ. పద్మజ, ఎమ్ఎల్‌హెచ్‌పి యం. శిల్ప, హెల్త్ అసిస్టేంట్ బాబు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## జయశంకర్‌నగర్ నల్లపోచమ్మ విగ్రహా ప్రతిష్ఠాపన

- పలు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 08 (జనంసాక్షి) :** పట్టణములోని జయ శంకర్‌నగర్‌లో గత రెండు రోజులుగా నల్లపోచమ్మ ప్రతిష్ఠాపన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహా ప్రతిష్ఠాపన చేశారు. రాంపెల్లి మురళీధర్‌శర్మ, పవన్‌శర్మ, సందీప్‌శర్మ ఆధ్వర్యంలో నిత్య పూజాభిషేకం, స్థిర ప్రతిష్ఠాపన, బలిప్రధానం, పూర్ణా హుతి, మహా కుంభాభిషేకం నిర్వహించి యంత్ర ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణిపోశం, పట్టణ కాంగ్రెస్ శ్రేణులు మారెల్లి రాజిరెడ్డిలు హాజరై పలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అబాల మొగి లి, జంగిలి లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, పుప్పాల రవీంద్రనాథ్, బోనగిరి భాస్కర్, పుల్ల శ్రీనివాస్, బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 08 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ, 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో శుక్ర వారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆర్జీ–2 జీ ఎం బండి వెంకటయ్యను జీఎం కార్యాలయంలో కలిసి రామగుండం బీజే పీ ఇంచార్జి కందుల సంధ్య రాణి రాఖీ కట్టటం జరిగింది, అదేవిధంగా బీజేపీ నాయకులు జిడికె.–2 టౌన్ పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందికి, విద్యా సంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, రాఖీలు కట్టి మీరు మాకు రక్ష మేము మీకు రక్షా, మనమందరం దేశానికి రక్ష అనే నినాదం తో రక్షా బంధన్ నిర్వహించడం జరిగింది. సంస్కృతి సాంప్రదా యాలకు రక్షాబంధన్ ప్రతీక అని అన్నారు. ఆమె వెంట నాయకులు మూకిరి రాజు, ఉరగొండ అప్పన్న, మీనుగు మనోహర, ఆకుల కుమార్, లింగం నాయక్, బలవేని అనిల్ కుమార్, పాషా, జంజర్ల శ్రీనివాస్, డి. కుమార్, కందె సాగర్, నాగేందర్, అంకం కుమార్, మంద సాయిప్రణీత్ పాల్గొన్నారు.

## నిలువ నీటిని తొలగించిన కార్పొరేషన్ సిబ్బంది



**గోదావరిఖని, ఆగస్టు 08 (జనంసాక్షి) :** వంద రోజుల కార్యాచరణ ప్రణా ళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్ర వారం డ్రై డే ఫ్రై డే నిర్వహించి ఇళ్లల్లో చాలా కాలంగా నిలువ ఉన్న నీటి ని తొలగించారు. పరశురామ్ నగర్ లో ప్రజా మరుగు దొడ్లు శుభ్రం చేశా రు. రామగుండం రైల్వే స్టేషన్ ఎదురుగా బహిరంగ ప్రదేశాన్నంతా శు భ్రం చేసారు. ఫైవ్ ఇంక్ లైన్ ఏరియా , అశోక్ నగర్ మురుగు నీటి కాలు వలో పూడిక తొలగించారు . నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు . రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్త ఇండ్లు , అదనపు గదులు నిర్మించు కున్న ఇండ్లకు ఆస్తి పన్ను మదింపు చేయడానికి కొలతలు తీసుకున్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో రక్షిత మంచినీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , ఎస్ ఐ నాగ భూషణం , వార్డు అధికారులు , మెప్మా సిబ్బంది , మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచిం చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని రంగంపేట్ గ్రామ ములో జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలిం చారు. నిరుపేదలు సైతం సంతోషంగా సొంత ఇంటిలో సౌకర్యవం తంగా నివ సించేందుకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంటి నిర్మా ణానికి అవసరమైన అన్నిరకాల మెటీరియల్స్ లభ్యమయ్యేలా జిల్లా అధికార యంత్రాంగం చూసుకుంటుందని త్వరగా ఇంటి నిర్మాణం చేసుకో వాలని లబ్ధి దారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మొరం మరియు ఇటుకలు ఏలాంటి కొరత లేకుంట లబ్ధిదారులకు అందుబా టులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి. విజయపాల్ రెడ్డి,



ఎంపీడీవో, మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏ ఈ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేసిన కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి):** కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలు ,కుటుంబ సభ్యుల చేర్పు పత్రాలను లబ్ధిదారులకు అంద జేసి న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శుక్రవారం జిల్లా కలెక్టర్ రామారెడ్డి మండల కేంద్రంలోని రైతువేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మం డలంలోని 92 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భం గా రామారెడ్డి మండలంలో 704 నూ తన రేషన్ కార్డులు , 1457 పాత రేషన్ కార్డుల్లో సభ్యుల చే ర్పులు మంజూర య్యాయని తెలిపారు. అనంతరం పల్వంచ మండల కేంద్రంలోని రైతు వేదికలో పాల్వంచ మండలంలోని 91 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను మరియు పాత రేషన్ కార్డులలో 54 మంది నూతన సభ్యుల చేర్పు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్వంచ మండలంలో 202 నూతన రేషన్ కార్డులు , పాత రేషన్ కార్డుల లో 229 మందిని నూతన సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పొం దడం మాత్రమే కాకుండా నిరుపేద ప్రజలకు ప్రభుత్వం కల్పించే వివిధ పథకాలను మరియు సౌకర్యాలను పొందవచ్చని, లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమ లో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, రామారెడ్డి తాసిల్దార్ ఉమలత, ఏఎస్ఓ స్వామి, పల్వంచ తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టడం కోసమే 42శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి పోయి చేసింది ఏమిలేదు
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొత్తుపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం ఆగస్టు08(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రజలను మభ్యాపెడుతున్నారని బిఆర్ఎ స్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తరువాత బీసీలకు ఇచ్చిన 42%శాతంను అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బిసి లకు రిజర్వేషన్ ఇచ్చే ఉదేశ్యం ఉంటే మంథని నియోజకవర్గంలో బీసీ బిడ్డను ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకోవాలని అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రభుత్వం పాస్ చేయడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు రాష్ట్ర మంత్రులు ఢిల్లీకి వెల్లిన వారు 42% శాతం రిజర్వే షన్ ను పాస్ చేపిస్తానంటూ ఢిల్లీ వెళ్లినా నాయకులు ఏమి సాధించుకొని వచ్చా రని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ సబ్ ప్లాన్ ఉంచుకొనికూడా బీసీలకు ఎలాంటి న్యాయం చేయడంలేదాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మేని ఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు బీసీ నినాదం మీద గెలిచి మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీలను మోసం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసి ఓట్లను దండుకొని ప్రభుత్వము ఏర్పాటు చేసిన 20 నెలలు గడుస్తున్న కూ డా బీసీ రిజర్వేషన్ మీద ఎటు తేల్చుకోలేకపోతున్నారు అని అన్నారు. చలో ఢిల్లీ పేరుతో డ్రామా మొదలుపెట్టి కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వ నంటుంది కేంద్రం లో రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దొంగ నాటకాలు ఆడుతున్నారని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే బీసీలకు 42 శాతం ఇస్తామని ఎందుకు చెప్పలేదని అన్నారు.

బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు నియోజక వర్గంలోని బిసి ప్రజలమచర్చ పెట్టి ఓట్ల కోసమే మోసపూరిత వాగ్దానాలు చూసి న ప్రజలు నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీసీ నినాదం తెరపైకి తెచ్చి తమ ఐక్యత సాటి బీసీలకు న్యాయం జరిగేంతవరకు బిఆర్ఎస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్స్ అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగష్టు 8 (జనంసాక్షి) : రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి సాహకారంతో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థకు శుక్రవారం గర్గుల్ గ్రామంలో 3,80,000 విలువ గల ఎంబ్రాయిడరీ మిషన్, సబ్సిడీతో 50000 విలువ కలిగిన మహిళలకు తాటిపత్రులని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే ఎంబ్రాయిడరీ మిషన్‌ను అందించిన రోటరీ క్లబ్ మరియు పీపుల్ ఫర్ ఇండియా వారిని అభినందించారు. గవర్నమెంట్ ఎల్లవేళలా మహిళలకు సహకారాన్ని అందిస్తున్నదని తెలియజేశారు. విశిష్ట అతిథి డిడబ్లుఒ ప్రమీల మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్స్, విద్యార్థులకు ట్యాబ్స్, ఉచిత వైద్య పరీక్షలు వీటితో పాటు రైతులకు ఉపయోగపడేటువంటి కార్యక్రమాలను చేయ దానికి రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు శంకర్ సెక్రెటరీ సబ్బని కృష్ణ హరి, ప్రోగ్రామ్ చైర్మన్ రాజనర్సింహారెడ్డి, ట్రెజరర్ రమణ కుమార్ పిఫ్ఐ మెంబర్ అరవింద్ ఎంఈఓ యోసేఫ్, రోటరీ మెంబర్స్ శ్రీశైలం, సుధాకర్, నవీన్ కుమార్ రైతులు భూమ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ మాటేటి కుమార్ జన్మదిన వేడుకలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సీనియర్ జర్నలిస్టు, జనంసాక్షి దినపత్రిక మంథని ఆర్సి ఇంచార్జ్ మాటేటి కుమార్ జన్మదిన వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు




బోయిన్ పల్లి ఆగస్టు 08 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ శుక్రవారం రోజున బోయిన్ పల్లి మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ బోయినిఎల్లేష్ యాదవ్, సంబ లక్ష్మిరాజం, పిట్టల రమేష్, నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, మ్యాన కరుణాకర్, పొత్తూరి మహేందర్, మొగులోజి శ్రీకాంత్, బోయిని పరశురాం, గుంటి జలంధర్, బోయిన మల్లేశం, మాడిశెట్టి పురుషోత్తం, నల్లగొండ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్ సమస్త ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్




వీణవంక ఆగస్టు 8 (జనంసాక్షి) : వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ మావూరపు విజయ్ భాస్కర్ రెడ్డి గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ పెద్ద మేకర్స్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం సంస్థ కరీంనగర్ జిల్లా కో - ఆర్డినేటర్ పుల్ల సుజాత ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ అనంతరం సబ్సిడీపై నాణ్యమైన కుట్టుమిషన్‌ను అందజేస్తారు అన్నారు. ప్రతి గ్రామంలో నెలరోజులపాటు శిక్షణ ఉంటుందని తెలిపారు మొదటి బ్యాచ్ రెడ్డిపల్లి, రెండవ బ్యాచ్ నర్సింగాపూర్, మూడో బ్యాచ్ ఎల్బాక గ్రామంలో ప్రారంభించామని చెప్పారు. ఇంకేమైనా సందేహాలు ఉంటే ఈ క్రింద నెంబర్లకు కాల్ చేయమని 91006-81183, 78427-39051 కి ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోగలరని సుజాత కోరారు. మండల వాలంటరీ శిక్షకురాలు ఐరిని ఇందిరా, ఉన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఐలోని యాదవ్, పిల్లి రవియాదవ్, తప్పేట రమేష్, ముదం రవి, తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య



చొప్పదండి, ఆగస్టు 8( జనంసాక్షి): చొప్పదండి పట్టణం లోని జ్యోతినగర్‌కి చెందిన వనపర్తి సంధ్య(27) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తండ్రి కనుకయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ తెలిపారు. మరో నాలుగు రోజుల్లో వారి ఇంట్లో పెళ్లి భాజాలు మోగే సమయంలో సంధ్య ఆత్మహత్య చేసుకోవడంతో చావు భాజాలు మూగడంతో ఛాయలు అమ్ముకున్నాయి.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం

- ఇద్దరు ఉద్యోగులను ప్రభుత్వానికి సరెండర్ చేసిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని, (జనంసాక్షి) : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంతరావునాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్‌లను జిల్లా కలెక్టర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్‌డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం , టియు ఎఫ్ఐడిసి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్ సేవలను సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగాపబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ చీఫ్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుద్ధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్ లలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్‌ను సరెండర్ చేస్తూ తన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్‌ను నియమించాలని సి అండ్ డిఎంఎను కోరినట్లు తెలిపారు.

## 13న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి



రామగుండం, (జనంసాక్షి) : రామగుండం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మజీద్ కార్నర్ లో దివ్యాంగులను వృద్ధులను కలిసిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కుక్క గంగా ప్రసాద్. అనంతరం వారితో మాట్లాడుతూ ఈనెల 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన దివ్యాంగుల వృద్ధుల వితంతువుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రామగుండం నియోజకవర్గం నుండి కూడా పెద్ద ఎత్తున దివ్యాంగులు వృద్ధులు వితంతువులు తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని కుక్క గంగా ప్రసాద్ అన్నారు. గతంలో దివ్యాంగులకు 200 రూపాయలు పెన్షన్ ఉన్నప్పటినుండి అనేక పోరాటాలు చేసి దివ్యాంగులకు 4016 , వృద్ధులు , వితంతువులకు 2016 రూపాయల పెన్షన్ తీసుకుంటున్నారంటే శ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాల వల్లే అని మరవకూడదని ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాలకు సరిపడా పెన్షన్ పెంచి ఇవ్వాలని దివ్యాంగులకు 6016 రూపాయలు , వృద్ధులు వితంతువులకు 4016 రూపాయల చేయూత పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని దానికి మనమందరం మద్దతు తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కుక్క గంగా ప్రసాద్ పిలుపునివ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ కె జాఫర్ , సుధామల రామస్వామి , శంకర్ , తిరుపతి , బుషిపాక రామచందర్ , మల్లేష్ , మహేష్ పాల్గొన్నారు.

## దర్శనానికి బారులు తీరిన మహిళలు




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి): శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇంట్లో మహిళలు పూజలు చేస్తుంటారు. శ్రావణ వరలక్ష్మి శుక్రవారం తో మహిళలు అమ్మవారి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుండి మహిళలు బారులు తీరారు. అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం పోసి, కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ఆలయ ఈవో రాధాబాయి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రాజన్న ఆలయం నుండి అర్చకులు మేళతాళాలతో మహాలక్ష్మి ఆలయానికి చేరుకుని ఆలయ అర్చకులు అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



చొప్పదండి, ఆగస్టు 8 (జనంసాక్షి): చొప్పదండి గ్రేన్ మార్కెట్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-2027 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో నిర్వహించారు. ఎన్నికల అధికారి సూర ఆనందం నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా కొల్లూరి ఆనందం, ఉపాధ్యక్షులు గా మాదూరి శ్రీనివాస్, యాంసాని సాంబమూర్తి, కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్) కోశాధికారి గా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి గా సూర రమేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నలుమాచు కాశీనాథం, తొడుపునూరి లక్ష్మయ్య, పెద్ది లక్ష్మీకాంతం, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, కాసం శ్రీనివాస్, ఆవునూరి సత్యనారాయణ, బొల్లం లక్ష్మి కాంతం, తొడుపునూరి వినాయక రాజు, పెద్ది మురళీ కృష్ణ, కొల్లూరి జితేందర్, పెద్ది గోపికృష్ణ , కటకం సాయిరాం, రాపాల మహేందర్, శంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



పిట్లం, ఆగస్ట్08, (జనంసాక్షి) : మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజల తరుపున ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతులలో నాట్ విల్లింగ్ అవకాశమివ్వండి

- డీఈవోకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వినతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) :** ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో స్వచ్ఛందంగా తమకు పదోన్నతి వద్దనుకునే వారికి నాట్ విల్లింగ్ అవకాశమిచ్చి పదోన్నతి నుండి తప్పుకునే విధంగా చూడాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, గంగాధర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు శుక్రవారం ఈ విషయంపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతుల్లో ఇప్పటికే రెండుసార్లు తమకు పదోన్నతి వద్దని తిరస్కరించినప్పటికీ వారి పేర్లు సీనియార్టీ లిస్టు నుండి తొలగించలేదని అన్నారు. కొన్ని వ్యక్తిగత కారణాల వలన పదోన్నతి వద్దనుకునే వారి నుండి నాట్ విల్లింగ్ తీసుకుని, లిస్టులో నుంచి తొలగించాలని కోరారు. దీనివలన జూనియర్ ఉపాధ్యాయులకు మరి కొంతమందికి పదోన్నతులు వచ్చే అవకాశం లభిస్తుందని విద్యాశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేతరి మల్లేష్, శీను, ప్రతాప్, శ్రీనివాస్, లక్ష్మణ్, రవి, అశోక్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ మోసాలు చేస్తోంది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి) :**బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డిలో బీసీలకు 42 రిజర్వేషన్ లను కల్పిస్తానని హామీ ఇచ్చి , కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని అయినప్పటికీ ముస్లిం లను బిసి లలో కలపకుండా రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభిస్తే బీజేపీ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న విషయం కేంద్ర మంత్రులు వివరించినప్పటికీ కాంగ్రెస్ రిజర్వేషన్‌లను బీజేపీ ఆపుతుందని డిల్లీలో దొంగ దీక్షలు చేపట్టిందని అన్నారు. ఇకనైనా బిసిల పట్ల చిత్త శుద్ధి ఉంటే విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు అన్యాయం కాకుండా ముస్లింలను బిసి కోటా నుండి తప్పించాలని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ బీసీ లకు రిజర్వేషన్ కల్పించక పోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తుందని అన్నారు.

## గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి జయ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా బ్రహ్మకుమారి జయ, బ్రహ్మ కుమారిలు,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం కి రాఖీ కట్టారు ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుందని తెలిపారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి మేము మీకు మేము రక్ష మాకు మీరు రక్ష అనే నినాదాన్ని చాటుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో,కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పంపరి లత శ్రీనివాస్, పిడుగు మమత సాయిబాబా, జూలూరి సుధాకర్, రంగా రమేష్, అనిల్, బ్రహ్మకుమారీలు, గంగా,, కవిత,చంద్రకళ, పాల్గొన్నారు.

# జాతీయ రహదారి మరమ్మత్తు పనులను పరిశీలిన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 08 (జనంసాక్షి):** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్‌లోని వీరభద్ర కాలనీ ముఖ ద్వారం వద్ద 1200 ఎం ఎం భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పగిలి రోడ్డు కుంగిపోయిందని సమాచారం రావడంతో హుటా హుటిన ఘటన స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, పోలీస్, జలమండలి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు విస్తరణ పనులు నిలకడగా జరుగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్లకి ఆనుకొని ఉన్నటువంటి కాలనీలకు కనెక్టివిటీ వద్ద బీటీ రోడ్ నిర్మాణం చేయకపోవడం తో అనునిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అధికారులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సర్వీస్ రోడ్లకు ఆనుకొని ఉన్న కాలనీల ఎంట్రన్స్ వద్ద బీటీ రోడ్ల కనెక్టివిటీ నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు తెలిపారు. వర్షకాలంలో జిహెచ్ఎంసి, జలమండలి, పోలీస్ శాఖ, హైడ్రా, విద్యుత్ శాఖ, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వాతావరణ శాఖ సూచన మేరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న సమయంలో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, వరద నీటి కాలువలు, విద్యుత్ స్తంభాల వద్ద తగు చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. వర్షాలు పడినప్పుడల్లా అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డీసీపీ శ్రీనివాస కుమార్, ట్రాఫిక్ సీఐ లు గట్టు మల్లు, శ్రీనివాస్, ఎస్ ఐ శ్రీను, జాతీయ రహదారుల హయత్ నగర్ డి ఈ బాలు నాయక్, జలమండలి మేనేజర్ రాజు, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (జనంసాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భారీ వర్షంలో పాల్వంచ మండలంలోని భవానిపేట్ నుండి పోతారం వెళ్లే దారిలో గల భావానీపేట్ వాగును ఉధృతిని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ఉధృతి అధికంగా ఉన్నందున నీటి ప్రవాహము వంతెన కంటే ఒక ఫీట్ వరకు రాకముందే ఈ దారిలో వాహనములు మరియు మనుషులు, జంతువుల రాకపోకలు ఆపివేయాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ డిఈలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు వర్ష సూచికలు తీసుకొని గ్రామాల వాట్సప్ గ్రూపులు మరియు దండోరా ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అపోహలు వీడండి నేత్రదానంకు ముందుకు రండీ

- నేత్రదాత సుందరమ్మ సంస్మరణలో వక్తల పిలుపు



**గోదావరిఖని, (జనంసాక్షి ):** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ పిలుపునిచ్చారు. మంథని ప్రాంతానికి చెందిన భీమవరపు సుందరమ్మ అనే వృద్దురాలు గత నెల 28న మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంథనిలోని శ్రీ సీతారామ సేవా సదన్ ఆవరణలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్ మాట్లాడుతూ... తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా తల్లి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన ఆమె కుమారులు భీమవరపు శ్రీనివాస్, రామక్రిష్ణ పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెళ్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు, బంధువుల తోపాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి కే సమ్మయ్య పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా...అమ్మవారి పూజ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) :** నిజామాబాద్ నగర శివారులోని అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన ముబారక్ నగర్ పెద్దమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసం లోని శుక్రవారం సందర్భంగా మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు, వరలక్ష్మి వ్రత పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున నుండే అర్చకులు భక్తులు ఆలయానికి చేరుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు. అదేవిధంగా సామూహిక కుంకుమార్చన, వ్రతాలు నిర్వహించారు అంతేకాకుండా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేసుకున్నారు.

# దుకాణంలో అగ్నిప్రమాదం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) :** నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ ప్రాంతంలోని అయ్యప్ప దేవస్థానం కు వెళ్లే రోడ్డులో గల బివిఎం ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ షాప్‌లో శుక్రవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వెంటనే స్థానికులు దుకాణంలో నుండి పొగ అగ్ని వెలబడడంతో అగ్ని ప్రమాద నివారణ అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని ప్రమాద నివారణ వాహనం అధికారులు అగ్నిని అదుపులోకి తీసుకొచ్చారు షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని అగ్ని ప్రమాద నివారణ అధికారి అనంతరావు తెలిపారు. ఈ ప్రమాదంలో కంప్యూటర్, సిస్టం స్కానర్ ఫర్నిచర్ పూర్తిగా దహనం జరిగిందని అనంతరావు తెలిపారు. ఈ సందర్భంగా దుకాణ యజమాని మాట్లాడుతూ తాను మధ్యాహ్నం ఇంటికి భోజనం కోసం వెళ్లి వచ్చేసరికి ఈ ఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు దుకాణ యజమాని తెలిపారు. ఇది ఇలా ఉండగా అగ్ని ప్రమాద ఘటన వివరాలు తెలపాలని మీడియా అగ్నిమాపక నివారణ అధికారులను ప్రశ్నిస్తే ఒకరిపై ఒకరు మీనమేషాలు లెక్కిస్తూ చివరకు సమాచారం అందించారు.

## కృష్ణవేణిలో రక్షాబంధన్ పండుగ




**గోదావరిఖని, (జనంసాక్షి) :** స్థానిక కృష్ణవేణి విద్యా సంస్థలలో ముందస్తుగా శుక్రవారం రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని అడ్డగుంటపల్లిలో నిర్వహించడం జరిగినది. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి వారి సమక్షంలో విద్యార్థులే స్వయంగా రాఖీని తయారు చేయడము జరిగినది. విద్యార్థులు ఒకరినొకరు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అనే నినాదంతో ప్రారంభించి రాఖీ లను సోదర సోదరీ భావంతో కట్టుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉల్లాసంగా ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# దృఢసంకల్పం సేవా భావం! అన్ని రంగాల్లో ప్రావీణ్యుడు

- కమల సైనికుడు మన మిట్టపల్లి ప్రవీణుడు
- బిజెపిపార్టీ బలోపేతమే అతని లక్ష్యం..!
- మున్సిపల్ పై బిజెపి జెండా ఎగురడం ఖాయం
- మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పై జనం సాక్షి ప్రత్యేక కథనం




**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** దృఢ సంకల్పం సేవాభావంతో తనదైన శైలిలో దూసుకు పోతున్నాడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్! సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ వృత్తి రీత్యా, ప్రముఖ వ్యాపారిగా గుర్తింపు పొందినా! ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవాభావమే కాదు రాజకీయ రంగంలో రాణించాలని, జాతీయ పార్టీ అయిన బిజెపిలో చేరి, సుశిక్షితుడైన కార్యకర్తగా, తనదైన ముద్ర వేసుకుంటున్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధిగా సామాజిక సేవ భావంలో భాగంగా ఎంతోమంది నిరుపేదలకు, ఆత్మీయులకు తన సహాయ సహకారాల ద్వారా మనసున్న మహారాజుగా ముద్ర వేసుకున్నారు. అంతేకాకుండా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ రాజకీయ రంగ ప్రవేశం చేయడంతో మండలంలోనే రాజకీయ సమీకరణాలు మారనున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. బిజెపి పార్టీ బలోపేతానికి తానే ఒక సైనికుడి వలె పనిచేస్తూ బీజేపీ జెండాలను కట్టుతూ, బలమైన నేతగా ఎదుగుతున్నాడు. ఒకవైపు వ్యాపారం మరొకవైపు సేవాభావం తో దూసుకు వెళ్తున్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ రాజకీయ రంగంలో రాణించాలని పట్టు వదలని విక్రమార్కుడులా బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నాడన్న వాదనలో ఎలాంటి సందేహం లేదు. నాయకునిగా తనకు ఉన్నటువంటి పరిజ్ఞానాన్ని ఇతరులకు పంచుతూ, నిత్యం కార్య కర్తలను సమాయాత్తం చేస్తూ, భారత సైనికునిగా వ్యవహరిస్తున్నాడు. అంతేకాకుండా బీసీ ఎస్సీ ఎస్టీలను,బలోపేతం చేయుటకు నిర్విరామ కృషి చేస్తూ, బీసీ ఎస్సీ ఎస్టీలు, రాజకీయ రంగంలో కూడా ఎదగాలన్నదే మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లక్ష్యం. తన సొంత డబ్బులు వెచ్చించి, సేవా నిరతిని చాటి చెప్పే మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ వంటి నాయకుడు ఎదిగితే ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తారన్నది జగమెరిగిన సత్యం. కోట్లాది రూపాయలు ఉండి కూడా ఒక్కరిని ఆదుకోలేని నేటి సమాజంలో, తన డబ్బులు లెక్క చేయకుండా సమాజ శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. జనం గుండెల్లో నిలువాలన్నదే మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆశయం. బిజెపి రాష్ట్ర జిల్లా నాయకుల ఆదేశాల ఆలోచన మేరకు బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తానని మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



**మంథని, (జనంసాక్షి) :** శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు శ్రావణ శుక్రవారం. మంథని పట్టణంలోని ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. సహస్ర నామ త్రిషది నామ ఖడ్గనామ, కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి తలయింపు సేవతో వరలక్ష్మి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోప్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. అమ్మవారి దయ ఉంటే అన్ని అన్నీ ఉన్నట్లే అని ఆయన తెలిపారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం 5 గంటల నుండి భక్తుల సందడి మొదలవుతుంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ నెలకొంది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు ఉన్న పోచమ్మ తల్లి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# నేడు సింగరేణి సంస్థలో వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి




- టీబీజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

**గోదావరిఖని , జనంసాక్షి :** రాఖీ పండుగ నిర్వహించే ఈనెల 9న సింగరేణి సంస్థలో వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, డైరెక్టర్ “పా” గౌతమ్ పొత్రులకు శుక్రవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి వినతిపత్రం అందజేశారు. గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజున రావడం వలన కార్మికులు ఆర్థికంగా నష్టపోతారు. అదేవిధంగా కంపెనీ ఉత్పత్తికి కూడా అంతరాయం కలుగుతుంది. కోల్ ఇండియా యజమాన్యం రాఖీ దినోత్సవాన్ని వేతనముతో కూడిన సెలవు దినముగా ప్రకటించినందున సింగరేణిలో కూడా అమలుపరచాలని టీబీజీకేఎస్ కోరుతున్నది. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనోభావాలను అర్థం చేసుకుని, సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకుని, సింగరేణి వ్యాపితంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# నూతన రేట్ల పట్టిక అమల్లోకి..

## షాపులు బంద్ చేసిన నాయి బ్రాహ్మణులు



**మంథని, ఆగస్టు 06(జనంసాక్షి) :** నాయి బ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని కమాన్పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న మంగళ షాపులన్నీ ఈరోజు బంద్ చేయబడ్డాయి. తిరిగి రేపటి నుండి నూతన రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్టు మండల సేవా సంఘం అధ్యక్షుడు మంథని రఘు తెలిపారు. తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లో ఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా రూపొందించిన రేట్ల పట్టికను మండల అధ్యక్షుడు మంతిని రఘు గ్రామ శాఖ అధ్యక్షుడు గుంజపడుగు రవికుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గుంజపడుగు సంతోష్, మంతిని చంద్రమౌళి, నరేష్, సమ్మట శేఖర్, గుంజపడుగు సది, చిన్న సది, పెద్ద సది, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి దేవి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీనుబాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని మల్హార్ రావు మండలం పెద్దతుండ్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన శ్రీ వారాహీదేవి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన, అలాగే నవగ్రహ యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రాలు, విగ్రహాలను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చి, శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీను బాబు గారు ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, సుఖసంపదల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువచ్చి, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

# పద్మశాలి జర్నలిస్టుకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జి ల్లా కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కుందారపు బాపు ఆధ్వర్యంలో రొంపికుంటలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమంలో పద్మశాలి, సీని యర్ జర్నలిస్ట్ అయి నటువంటి దినపత్రిక, మంథని ఆర్సీ ఇంచార్జ్ మాటేటి కుమార్ నేత ను శాలు వాతో ఘనంగాసన్మానించారు. జర్నలిస్టుగామరింతఉన్నతశిఖరాలకుఎదగాలనివారుఆకాంక్షించారు.

# మాస్ట్రో స్కూల్‌లో రాక్షబంధను వేడుకలు



**కథలాపూర్, ఆగస్టు 8,(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని శుక్రవారం రోజున రాఖీ పం డుగ వేడుకలు సంప్రదాయం బద్దంగా విద్యార్థిని విద్యార్థులు . రాఖీ కట్టడం జరిగింది కథలాపూర్ లోనీ మాస్ట్రో స్కూల్ విద్యార్థుల రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూషణరావుపేట గ్రామీణ వైద్య సేవకులు, డ్రా. కృష్ణ, డ్రా. రాజేందర్, డ్రా. మణికంఠ, మరియు మాస్ట్రో స్కూల్ ఉపాధ్యాయ బృందం పాలుగొనడం జరిగింది.

## సహోద్యోగి వైద్యానికి సపోర్ట్



నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ శాఖలో జుక్కల్ వసతి గృహాధికారిగా పనిచేస్తున్న రాజేందర్ కు సహచర ఉద్యోగులు అండగా నిలిచారు. ఈ నెల 6వ తేదీన రాజేందర్ ప్రమాదానికి గురి కావడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయని, దీంతో నిజామాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అయన పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కు చెందిన వసతి గృహాధికారులు అందరు కలిసి 80 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రాజేందర్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వసతి గృహ అధికారుల సంఘం అధ్యక్షులు సురేష్, రాష్ట్ర వసతి గృహ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి మచ్చేందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ కు వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి వివరాలు సేకరించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెబుతూ నగదును వారి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.స్వామి, నవీన్ ఇతర టీఎన్జీవోస్ సభ్యులు, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్



నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని డిచ్ పల్లి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి.శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ విశిష్టత గురించి చెప్పారు. విద్యార్థులలో సోదర సోదరీమణి భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావం పెంపొందించడానికి మన సాంస్కృతి తెలియ జేయదానికై విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఏ విద్యార్థికి ఆపద వచ్చినా అందరం కలిసి మెలిసి పోరాడాలని అన్నాచెల్లె అక్క తమ్ముడు అనే సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ సాయిలు, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అజయ్, మనోజ్, యూనివర్సిటీ నాయకులు మహర్షి, అజేందర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థిని ప్రతిభ



సుల్తానాబాద్,ఆగస్టు08(జనంసాక్షి) : తెలంగాణ అథ్లెటి క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో 12 సంవత్సరాల బాలికల విభాగం లో గట్టేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠ శాల విద్యార్థి ని జి.రమాదేవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పథకం గెలుచుకున్నట్లు పాఠశాల పిడి తాంద్రప్రణయ్ తెలిపారు.మెడల్ సాధిం చిన విద్యార్థినిని డి ఎ ఎస్ ఓ సురేష్, ఎం ఈ ఓ రాజయ్య, పాఠశాల హెచ్ ఎం వి.అన్నపూర్ణ, పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ గట్టు య్య, ఏపీసీచైర్మన్,నిఉపాధ్యాయులు,గ్రామస్తులుఅభినందించారు.

## పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థకు ఎంబ్రాయిడరీ మిషన్ అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగష్టు 8 (జనం సాక్షి)రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి సాహకారం తో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థకు శుక్రవారం గర్గుల్ గ్రామంలో 3,80,000 విలువ గల ఎంబ్రాయిడరీ మిషన్, సబ్సిడీతో 50000 విలువ కలిగిన రైతులకు తాటిపత్రులని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే ఎంబ్రాయిడరీ మిషన్ ను అందించిన రోటరీ క్లబ్ మరియు పీపుల్ ఫర్ ఇండియా వారిని అభినందించారు. గవర్నమెంట్ ఎల్లవేళలా మహిళలకు సహకారాన్ని అందిస్తున్నదని తెలియజేశారు.విశిష్ట అతిథి డిడబ్ల్యుఓ ప్రమీల మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేశారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కుట్టు మిషన్స్ ,విద్యార్థులకు ట్యాబ్స్, ఉచిత వైద్యపరీక్షలు వీటితో పాటు రైతులకు ఉపయోగపడేటటువంటి కార్యక్రమాలను చేయడానికి రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు శంకర్ సెక్రెటరీ సబ్బని కృష్ణ హరి, ప్రోగ్రామ్ చైర్మన్ రాజనర్సింహారెడ్డి ,ట్రెజరర్ రమణ కుమార్ పీఫ్ఐ మెంబర్ అరవింద్ ఎంఈఓ యోసేఫ్, రోటరీ మెంబర్స్ శ్రీశైలం, సుధాకర్, నవీన్ కుమార్ రైతులు భూమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బాషెట్టి హరీష్‌ను సన్మానించిన మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం



మెట్ పల్లి, ఆగస్టు 8 (జనం సాక్షి)ఇటీవల జరిగిన జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్టియుడబ్ల్యుజే ఐజేయు జగిత్యాల జిల్లా ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనసందర్భంగామెట్ పల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బాసెట్టిహరీష్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ మా సంఘ సభ్యుడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఉన్నారు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిలా ఉంటూ ప్రజాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు మా బాశెట్టి హరీష్ ముందు ముందు కూడా ఇంకా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు,కోట కిరణ్ కుమార్, పిప్పరి చక్రధర్, పాంపట్టిఅమర్నాథ్, జొన్న శ్రీనివాస్, ఎలగందుల సంతోష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఈనెల 13న హైదరాబాదులో ఆసరా పెన్షన్ల పెంపు కోసం సింహ గర్జనన



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : ఈనెల 13న హైదరాబాద్ లో జరిగే వికలాంగుల వృద్ధుల వితంతు ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ల పెంపు కొర కు తలపెట్టిన సింహ గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేత అం బాల నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి మండలం హ నుమంతుని పేట , అప్పన్నపేట,గ్రామాలలో వృద్ధులు వికలాంగులు వితం తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొనే సింహ గర్జన కార్యక్ర మానికి రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి వృద్ధులు వితంతులు వికలాం గులు లక్షలాదిగా తరలిరావాలని, సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇంతవరకు పెన్షన్ పెంచ లేదని, కొత్త పెన్షన్లు కూడా ఇంతవరకు మంజూరు కాలేదని అంబాల నరేష్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అంబాల నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెపల్లి రఘు, కొమురయ్య, మల్లయ్య తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందించిన గోస్కుల సదయ్య



సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) : మండలంలోని కదంబ పూర్,గ్రామానికి చెందిన రమాదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడం, నిరుపేద కుటుంబం కావడంతో, చలించిపోయిన, కదంబాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గోస్కుల సదయ్య రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా గోస్కుల సదయ్య మాట్లాడుతూ కదంబపూర్ గ్రామానికి చెందిన ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో తాను తనకు ఉన్నదాంట్లో ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. కాగా గోస్కుల సదయ్య ఆర్థిక సహాయం చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## ఓదెల నివాసి శరీర దానానికి అంగీకారం



సుల్తానాబాద్,ఆగస్టు 08(జనంసాక్షి) : వరలక్ష్మి శుక్రవారం,పురస్కరించుకుని ఓదెల నివాసి కనికిరెడ్డి మల్లేష్ ( 47), తన మరణానంతరం ఉపయోగపడే దేహం మట్టిలో వృధా పోనీయకూడదని తలచి,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని సంప్రదించారు.అప్పుడు దానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయగా,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా అభినందన పత్రం,ఐడి కార్డు అందించినారు.ఈ సందర్భంగా మహేందర్, మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ కాళోజి నారాయణరావు తాను జీవించినంత కాలం సమాజోద్ధరణకు పాటుపడి, మరణానంతరం తన నేత్రాలు శరీరం దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి ఆదర్శంగా నిలిచారని,ఆయన స్ఫూర్తితో మన ఓదెల నివాసి కె.మల్లేష్ శరీర దానానికి ముందుకు రావడం శుభ పరిణామం, స్ఫూర్తి దాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి,క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు,క్యాతం మల్లేశం,మేరుగు సారంగం, తుమ్మ మధుకర్ ,గోలి చంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పంద్రాగస్టు

## -నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రొంపికుంటలో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

## చేనేత పద్మశాలీలకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు సన్మానం, గత సంవత్సరం పదవతరగతి ఫలితాలలో ప్రతిభచూపిన ఉమ్మడి కమాన్పూర్ (రామగిరి మరియు కమాన్పూర్) మండల పద్మశాలి విద్యార్థులకు ప్రశంస పత్రాల జ్ఞాపికలు అందజేస్తూ వారిని తల్లిదండ్రులతోసహ ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహకులు, మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేష్ గారు, ప్రముఖ కవి, గాయకులు, జిల్లా పద్మశాలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి అందె సదానందంతోపాటు పలువురు ముఖ్యతిథులుగా హాజరై ప్రసంగించినారు. మొదట కులదైవం మార్కండేయ పటానికి పూలమాల అలంకరణ, పూజా నమస్కారంతో ప్రారంభించిన ఈ వేడుకలలో జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరుగురు చేనేత పద్మశాలియులు కుందారపు చంద్రయ్య, శంకరయ్య, రాజయ్య, నర్సయ్య, నామని రాయలింగు, బంగారి గట్టయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ శుభసందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన రామగిరి మండలంలోని ఐదుగురు పద్మశాలి విద్యార్థులు సిరిపురం వర్షిత బేగంపేట(587), చిప్ప సాత్విక్ సెంటినరీ కాలనీ (581), వొడ్నాల అరవింద్ రాంనగర్-రత్నాపూర్(574), సూరం అక్షిత కల్వచర్ల(573), పులి రేవర్షిని కల్వచర్ల(568), కమాన్పూర్ మండలంలోని ముగ్గురు బండి అక్షర జూలపల్లి(556), కొండి రాకేష్ రొంపికుంట(552), బండి రఘునాథ్ నాగారం(550), వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాల జ్ఞాపికాలను అందజేయడం జరిగినది. సీనియర్ జర్నలిస్టు, జనంసాక్షి మంథని ఆర్.సి మాటేటి కుమార్, తన డిగ్రీ ముగిసిన వెంటనే మంచి ప్యాకేజ్ తో క్యాప్ జెమినీ కంపెనీలో ఉద్యోగం పొందిన వొడ్నాల ఇందు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న పద్మశాలి ఫోటోగ్రాఫర్ కొండి అనిల్, డెకరేషన్ సౌండ్స్ కుందారపు శేఖర్ లను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేతదారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలనుండి కుందరపు బాపు ఆధ్వర్యంలో పద్మశాలిలకు అందజేసిన ప్రతిభ పురస్కారాలను గుర్తుచేస్తూ, ప్రతి యేడు ఇలాగే ఆనవాయితిగా నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలద్వారా మన పద్మశాలిల ప్రతిభను గుర్తించి, ఆదరించి ప్రోత్సహించడం, సంఘాలద్వారా ఐక్యత చాటడం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను చేనేత తువ్వాలులతో ఘనంగా సన్మానించి గౌరవించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జెడ్పిటిసి ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు బూర్ల ధనుంజయ, బండారి సదానందం, గూట్ల రమేష్, గుండేటి శ్రీమూర్తి, పర్శ రమేష్, చిప్ప భాస్కర్, ఎనగందుల శ్రీకాంత్, అనుమ లింగయ్య గార్లతోపాటు బత్తుల సమ్మయ్య, కుందారపు సత్యం, కొండి శంకరయ్య, కుందారపు శంకరయ్య, గుండేటి శంకర్, వేముల వెంకటేశం, రాంపల్లి రవి , సూరం సదయ్య, వోడ్నాల రాధాకృష్ణ, రఘుపతి, పుల్లే మల్లేష్, మెరుగు శ్రీనివాస్, ఊరకొండ కనకయ్య, కుందారపు మల్లయ్య, వేముల శ్రీనివాస్, పడాల మల్లేష్ కుందారపు రమేష్, గుండు మధు, మచ్చ అంజయ్యలతో పాటు మండలంలోని పద్మశాలీయులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



**వేములవాడ(జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. దీంతో ఆలయంలోని క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట తదితర ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించారు. భక్తుల భద్రత పట్ల శ్రద్ధ వహిస్తూ పలు సందర్భాలలో డాగ్స్, బాంబు స్క్వాడ్ తనిఖీలను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం

## మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన ఆలయ ఈఓ



**వేములవాడ(జనంసాక్షి):** శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని కార్యనిర్వహణ అధికారి శ్రీమతి రాధా బాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రాకపోకలను సమీక్షించి, ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు గుడెపు వెంకట ప్రసాద్, ఆలయ ఇన్‌స్పెక్టర్ మరిపెల్లి లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లీకేజీ టార్గెట్ విషయంలో వివోఏలు నిర్లక్ష్యం చేయరాదు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 8 జనం సాక్షి...** బ్యాంకు లీకేజీ టార్గెట్ విషయంలో ఏ వివోఏలు కూడా నిర్లక్ష్యం చేయరాదని మండల ఏపిఎం రామ నారాయణ గౌడ్ తెలిపారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో వివోఏలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రామనారాయణ గౌడ్ మాట్లాడుతూ శ్రీనిధి అర్హత ఉన్న సంఘ సభ్యురాలకు లీకేజీ ఇప్పించాలని ఎన్.పి.ఏ ఉన్న గ్రామాలలో కమిటీ చేసుకొని వారానికి రెండు రోజులు ఆ కమిటీ గ్రామ సంఘాలకు వెళ్లి రికవరీ చేయాలని ఆ కమిటీ వచ్చిన సమయంలో ఎన్.పి.ఏ ఉన్నటువంటి సభ్యురాలు మరియు సంఘ సభ్యులు అందరూ కూడా ఉండి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సంఘాలలో ఉన్న విలువ గురించివారికి తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వము నుంచి వచ్చే వడ్డీ లేని రుణాలు కానీ లోన్ బీమా ప్రమాద బీమా సదుపాయాల గురించి వారికి వివరించాలని అప్పుడే సభ్యురాలు అందరూ సంఘాల వైపు ఆకర్షితులై సంఘాలలో చేరడానికి ఇష్టపడతారని ప్రతి గ్రామ సంఘానికి ఒక దివ్యాంగుల సంఘం వృద్ధాప్య సంఘం మరియు కిషోర్ బాలిక సంఘాలు ఏర్పాటు చేయాలని ఏపిఎం రామనారాయణ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బెస్త శాంతమ్మ, సీసీలు దత్తు, నారాయణ,రమేష్,సాయిలు, రషీద్,శ్రీనివాస్ రెడ్డి,సు జాత,అకౌంటెంట్ రాజు,కంప్యూటర్ పరేటర్‌రవి,వివోఏలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో రాఖీ పండుగ



**ఆర్మూర్, ఆగస్టు 8 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల లోని ఎల్ కేజీ చదువుతున్న బాల బాలికలతో ప్రైమరీ ఇన్చార్జి శ్రీవిద్య పర్యవేక్షణలో రాఖీ పండుగ మహోత్సవం జరిగింది. చిన్నారి బాలుంకు బాలికలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. పండుగ వాతావరణంలో రక్షాబంధన్ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా ప్రైమరీ ఇన్చార్జి శ్రీవిద్య మాట్లాడుతూ అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లకు రాఖీ పండుగ ఎంతో విశిష్టమైందన్నారు. ఒకరినోకరు రక్షగా ఈ రాఖీ బంధన్ కొనసాగుతుందన్నారు. అన్న చెల్లెల ప్రేమ, ఆత్మీయతకు నిదర్శనం ఈ రాఖీ పండుగని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రవళిక పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ వాయిదా



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) :** ఈ నెల 13న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమం వాయిదా పడిందని, ఆ కార్యక్రమం సెప్టెంబర్ 3న జరుగుతుందని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేయూత పెన్షన్ దారులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ మరింత క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని తీసుకెళ్లడం కోసమే ఎంఆర్పీయస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సమయం వృదా చేసుకోకుండా క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని, నిర్మాణాన్ని ఉధృతం చేద్దామని మంద కృష్ణ మాదిగ ఆదేశాలు ఇచ్చారని అయన తెలిపారు. వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన కు వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీయస్), చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి (సీపీహెచ్పీయస్), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) ఐకమత్యంగా కృషి చేయాలని అయన కోరారు.

### భూషణరావుపేట

## కోనాపూర్ మధ్య రోడ్డు మరమ్మత్తులు



**కథలాపూర్,ఆగస్టు 8 (జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని భూషణ రావు పేట నుండి కోనాపూర్ వెళ్లే మార్గమధ్యంలో రోడ్డు భూషణ్ రావు పేట ప్రజలు స్వచ్ఛందంగా డబ్బులు జమ చేసుకొని రోడ్డు మరమ్మత్తు మొరం పోయించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి ఆత్మీయ సత్కారం



**మంథని ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన సయ్యద్ సయిాద్ అన్వర్ ను శుక్రవారం వారి నివాస గృహంలో కలిసి బోనాల మల్లయ్య, మెడగొని రాజన్న, రాణవేణ రాజయ్యలు కలిసి శాలువా కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. రాజకీయాలకు అతీతంగా అన్వర్ తో పాటు వారి తండ్రి, తాతల నుండి తమకు ఉన్న ఆత్మీయతతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆ ముగ్గురు పెద్దలకు కూడా శాలువాలు కప్పి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ తో పాటు కమాన్ పూర్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు అన్వర్‌ను సన్మానించిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు మండల పార్టీ అధ్యక్షులు అన్వర్ ఇంటికి తేనేటి విందుకు హాజరయ్యారు. ఇందులో భాగంగా శ్రీనుబాబు మండల అధ్యక్షులు అన్వర్‌కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ లోని అన్ని వర్గాల నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోయి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మండల అధ్యక్షులు అన్వర్ కు సూచించారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఏఎంసీ డైరెక్టర్లు అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య, కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్, మల్యాల తిరుపతి, భూంపల్లి రాజయ్య, బొల్లపల్లి శంకర్ గౌడ్, అనవేన లక్ష్మీరాజ్యం, సయ్యద్ ఇక్బాల్, కిషన్ రెడ్డి, కుక్క రవి, బొజ్జ రాజసాగర్, నవునూరి నర్సాగౌడ్, బోనాల సత్యం, జంగిలి కనకయ్య, బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, రామస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, సామ్రాట్ రాజేష్, కోల నరస గౌడ్, వెంగలి రాజయ్య, బంగారు గట్టయ్య , షౌకత్ ఖాన్, చాట్ల గట్టయ్య, ఇరుగురాల రాజు, గడ్డం రాజ మహేందర్, మల్యాల మహేష్, కాడిపల్లి సుమన్ గఫూర్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో సైతం కల్పించాలి

- **మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్**



**మంథని, (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సూచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో కల్పించడంలో టిఆర్ఎస్కు చిత్త శుద్ధి లేదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న మీరు గుజరాత్ లో, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలో ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి అన్నారు.

## మానవత్వం చాటుకున్న సీనియర్ జర్నలిస్టులు



**మెట్ పల్లి,ఆగస్టు 8 (జనంసాక్షి) :** రహీంపుర బాబ్రీ చౌక్ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద మహిళ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటారు ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు మంచి మనసున్న వ్యక్తులు ఈ మహిళకు సహాయంగా రహీంపురా బాబ్రీ చౌక్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, సమద్ కిరాణం యజమాని అబ్దుల్ హమీద్ కలిసి రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తం ఆమె కుటుంబ సభ్యుడైన మహమ్మద్ బషీర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణ ప్రజలు ప్రాంత వాసులు ఈ మానవతా చర్యను గణంగా అభినందించారు. సమాజంలో ఇలాంటి ఆదర్శాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో పలువురు పట్టణవాసులు మాట్లాడుతూ ఇలాంటి బాధలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మనం చేయు సహాయం, మన కుటుంబానికి, పిల్లలకు దేవుని ఆశీర్వాదంగా మారుతుంది అని. వారు చెప్పక ముందే వారి బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని ఇదే మానవతా ధర్మం అని పట్టణ వాసులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్, అహ్మద్ అబ్దుల్ హఫీజ్, అఫ్సర్, మహమ్మద్ హసీబ్, మొహమ్మద్ ఖిజార్ మున్పియాత్, మహమ్మద్ మజ్, మహమ్మద్ జునేద్, ఖురేషి పాషా పాల్గొన్నారు.

## శ్రీ వారాహి దేవి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీనుబాబు



**మంథని, (జనం సాక్షి) :** మంథని నియోజకవర్గం పరిధిలోని మల్హార్ రావు మండలం పెద్దతుండ్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన శ్రీవారాహీదేవి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన, అలాగే నవగ్రహ యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య యంత్రాలు, విగ్రహాలను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చి, శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీను బాబు గారు ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, సుఖసంపదల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువచ్చి, ఐక్యతా భావాన్ని పేర్కొన్నారు.

## సిద్ధార్థలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**చొప్పదండి, ఆగస్టు 8 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష ఇద్దరం కలిసి దేశానికి రక్ష అంటూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు రాఖీ ఆకృతిలో కూర్చోవడం అందరిని ఆకట్టుకుంది. అనంతరం సిద్ధార్థ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి నరసింహారెడ్డి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 వరకు ఐటీఐలలో స్పాట్ అడ్మిషన్లు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనంసాక్షి) :** ఈ నెల 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఆర్‌లతో పాటు ఏటీసీలకు తక్షణ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ యాగీరా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కళాశాలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9948195654ను సంప్రదించాలని అన్నారు.

# అన్నాచెల్లెల్ల ప్రేమకు ప్రతినూపం.. రక్షాబంధన్

విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు. దేవీ శక్తి మహిమను, శ్రీ మహావిష్ణు తత్వాన్ని ఈ కథ తెలియచెప్తుంది. అందుకే శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతి కూడా జరపడం కనిపిస్తుంది.

**బలి చక్రవర్తి, లక్ష్మీ దేవి**

రాక్షసుల రాజు మహాబలి తన భక్తితో విష్ణువును మెప్పించి తన రాజ్య రక్షణా భారం విష్ణువుపై పెడతాడు. దానితో విష్ణువు బలి రాజ్యంలోనే ఉండిపోవలసి వస్తుంది. అపుడు విష్ణవు భార్య అయిన లక్ష్మీ దేవి ఒక బ్రాహ్మణ స్త్రీ రూపంలో బలి వద్దకు వచ్చి శ్రావణ పూర్ణిమ రోజున బలి చేతికి రాఖీ కట్టి నేను నీ సోదరి సమానురాలను అంటుంది. సోదరిగా తన కోరిక మేరకు విష్ణువును వదలివేయమంటుంది. ఆమె కట్టిన రాఖీ చర్యకు మెచ్చిన బలి శ్రీ మహావిష్ణువును ఆమెతో పాటు శ్రీ మహా విష్ణువును కూడా వైకుంతానికి పంపేస్తాడు.

**యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః**
**తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల**

పై శ్లోకాన్నిపఠిస్తూ భార్య-భర్తకు సోదరి-సోదరునకు యుద్ధానికి వెళ్లే వీరునకు విజయ ప్రాప్తి కోసం ఈ రక్షాబంధనను కడతారు. శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా, ఓ రక్షాబంధనమా ! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని పై శ్లోకం అర్థం. దీనిలో రక్షాబంధనం అంటే సాక్షాత్తూ శ్రీ మహావిష్ణు శక్తేనని తెలియచెప్పే భావం ఇమిడి ఉంది. రాఖీ/రక్ష కట్టడం వలన కట్టినవారికి, కట్టించుకున్నవారికి రక్ష కలుగుతుంది. రాఖీ కట్టినందుకు బదులుగా సోదరుడు సోదరికి పసుపుకుంకుమలు, సారె ఇచ్చి ఆశీర్వదించాలి.

ఉపనయనం చేసుకున్న వారు శ్రావణ పూర్ణిమ రోజున, పాత యజ్ఞోపవీతాన్ని(జంధ్యాన్ని) విసర్జించి, కొత్తది ధరిస్తారు. అందువల్ల ఇది జంధ్యాల పూర్ణిమగా ప్రసిద్ధి చెందింది. ఇదే రోజున కొత్తగా ఉపనయనం అయినవారికి ఉపాకర్మ నిర్వహిస్తారు. దీనితో పిల్లవానికి వేదం చదివే అర్హత వస్తుంది.

ఈ రోజే హయగ్రీవజయంతి. శ్రీ మహావిష్ణువు విద్యాప్రదాత అయిన శ్రీ హయగ్రీవస్వామిగా దర్శనమిచ్చేది ఈ రోజునే. హయగ్రీవ ధ్యానంతో సర్వ విద్యలు లభిస్తాయి. జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది. ఓం శ్రీ హయగ్రీవాయ నమః అనే మంత్రాన్ని రోజూ జపించడం వలన విద్య యందు ఆసక్తి కలిగి, విద్యల్లో రాణిస్తారు.

# బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి శవాలపై పేలాలు ఏరుకున్నట్టున్నది

◆ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ 2021 ప్రకారం నోటీసులు జారీ చేశారు

◆ హస్నాపురం కాలనీ, బతుకమ్మ కాలనీ సందర్శించి వారికి పూర్తి భరోసా కల్పించిన సుడా చైర్మన్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 08 (జనంసాక్షి)**
మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ, బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా, కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు.



ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఏ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షించాలని అన్నారు. పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్ లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని అన్నారు. జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా జరిగే అవకాశం ఉన్నందున తబితం ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్తకులు, వినియోగదారుల కోసమే రైతు బజార్

తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి, సూచనలు చేశారు.మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా వినియోగదారులకు తాజా కూరగాయలు అందేందుకు రైతు బజార్లు వేదికగా నిలవాలని సూచించారు. రైతు బజార్ల అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పాత గంజు ప్రాంతంలో ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు డీ-మార్కింగ్ చేయాలని సూచించారు. అన్ని రైతు బజార్లు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపర్చేం దుకు నగరంలోని నాందేవ్ వాడ, గౌతంనగర్ లలో కొనసాగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులు మందకొడిగా సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకుముందు నాగారం 300 క్వార్టర్స్ లోని బస్తీ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి సంస్థ వాస్తవ లాభాలు ప్రకటించాలి..

◆ కార్మికులకు 35శాతం వాటా ఇవ్వాలి.. ◆ గనులపై ధర్నాలతో వినతిపత్రాలు అందించిన సిఐటియు..
◆ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికుల వాటా 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి వినతి పత్రాలు అధికారుల ద్వారా మేనేజింగ్ డైరెక్టర్ గారికి, అందించడం జరిగింది, ఈ కార్యక్రమం సందర్భంగా జీడికే.2 ఇంక్లైన్ కార్మికులను ఉద్దేశించి తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లాభాలు ప్రకటించకపోవడనికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు యాజమాన్య నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, లాభాలు ప్రకటింప చేయడంలో వాటా ఇప్పించడంలో విఫలమైన గుర్తింపు ప్రార్ధన సంఘాలు కార్మికుల ముందు మొసలి కన్నీరు కారుస్తూ మేము కూడా నిరసన వ్యక్తం చేస్తున్నాం నల్ల బ్యాడ్జీలు పెడుతున్నాం అంటే మరి మీరు గెలిచింది ఎందుకో కార్మికులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు, నీకు చేతకాకుంటే కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలకు దించాలి తప్ప మీరు కూడా నిరసన తెలపడం కార్మికులను మభ్య పెట్టేందుకు తప్పుదోవ పట్టించేందుకే మీ కార్యక్రమాలు తెలియజేస్తున్నాయి అన్నారు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక సమస్యలతోటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీబీఎస్ఈ సిలబస్ స్కూల్ ఏర్పాటు చేసి కనీసం బస్సు సౌకర్యం కల్పించలేని పరిస్థితి యజమాన్యం కల్పిస్తుందని, మొన్న జరిగిన మెడికల్ బోర్డులో దాదాపు 50 మంది కార్మికులను మెడికల్ అన్ఫిటి చేయకుండా 10 నెలల కాలంలో కనీసం సగం జీతం కూడా చెల్లించకుండా అన్యాయం చేశారని, సొంతింటి పథకం అలవెన్సుపై ఇన్కంటాక్స్ రద్దు తదితర అంశాల మీద స్ట్రక్చర్ సమావేశాలలో కమిటీలు వేశామనే పేరుతో కాలయాపన తప్ప మీరు చేసింది ఏమీ లేదని తెలియజేశారు, కార్మికులు పోరాటం చేయకుండా ఏ ఒక్క హక్కు కూడా రాలేదని పోరాటంతోనే హక్కులు రక్షించబడతాయని, సిఐటియు పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు అనేకమంది యూనియన్ లో చేరుతున్నరని ఈరోజు ఓర్మెన్ మధు బాబు తో సహా పదిమంది కార్మికులు యూనియన్ లో చేరడాన్ని ఆహ్వానిస్తూ అభినందిస్తున్నామన్నారు, ఇప్పటికైనా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యజమాన్యం ప్రభుత్వంతో చర్చించి లాభాలు ప్రకటించి 35% వాటా తక్షణమే చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున సింగరేణి వ్యాప్తంగా ధర్నాలు చేసి పోరాటం ద్వారా సాధిస్తామని హెచ్చరించారు, అనంతరం ర్యాలీగా వెళ్లి గని మేనేజర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది, ఈ కార్యక్రమలు ఆర్జీవన్ బ్రాంచ్ లో %+౨౨-2ూ%, 11, ఇంక్లైన్ లో జరిగింది, ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, వంగల రామన్న, పి శ్రీనివాసరావు, అనబోయిన శంకర్,




బూర్గుల రాములు, వంగల శివరామిరెడ్డి, జి దుర్గాప్రసాద్, పిండం సమ్మ య్య, తిప్పారపు రాజు, జంగాపల్లి మల్లేష్, ఇప్పలపల్లి సతీష్ కుమార్, సిహెచ్ లక్ష్మణ్, పోలేటి నరేష్, మెరుగు కుమార్, బొంకూరు సురేష్, కొమురయ్య, కారం సంపత్, శ్రీకాంత్ తదితర ముఖ్య కార్యకర్తలు 50 మంది, కార్మికులు 500 మంది, పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ హై స్కూల్ లో ఘనంగా ముగిసిన సీబీఎస్ఇ 7 క్లస్టర్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 08 (జనంసాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో విధాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి ఎదురయ్యేటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తద్వారా వారు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకొని ఉత్తమ స్థానాలలో స్థిరపడవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ సీబీఎస్ఈ లో గత మూడు రోజులుగా కొనసాగుతున్నటువంటి సీబీఎస్ఇ క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టేబుల్ టెన్నిస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని ప్రొఫెషనల్ క్రీడగా పరిగణించడం జరుగుతున్నదని వారు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో టేబుల్ టెన్నిస్ పట్ల చాలా మంది మక్కువ చూపెడుతున్నారని ముఖ్యంగా ఈ క్రీడా ద్వారా చక్కటి వ్యాయామం తో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

టీం ఈవెంట్స్ విజేతలు అండర్ 14..

మొదటి స్థానం , బంగారు పతకాల విజేతలు విపిఎస్ పబ్లిక్ స్కూల్ - విజయవాడ.

ద్వితీయ స్థానం, రజత పతకాల విజేతలు. టైం స్కూల్, రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా. అండర్ 17 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం , బంగారు పతకాల విజేతలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్- పెద్దాపురం- తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, రజత పతక విజేతలు సర్ సిఆర్, రెడ్డి పబ్లిక్ స్కూల్ పశ్చిమగోదావరి. అండర్ 19 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం, బంగారు పతకాలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్ పెద్దాపురం - తూర్పుగోదావరి జిల్లా

ద్వితీయ స్థానం, రజిత పతకాలు..

సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ - పశ్చిమగోదావరి.

వ్యక్తిగత పోటీల విజేతల వివరాలు. అండర్ 14 బాలికల విభాగం శీలం మనస్వి - ప్రథమ స్థానం, బంగారు పతకం, అండర్ 17 బాలికల విభాగం- ఎం శాంతి జ్యోతి మొదటి స్థానం బంగారు పతకం అండర్-19 ఎం.దర్శిక మొదటి స్థానం, బంగారు పతకం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు అండర్ 14 మంచి ఎస్. మనస్వి, రిద్దిటోరో, కే నైనా, వంశిక అండర్ 17 జి.వర్ణిక, ఎస్. తనిష్క, ఎం.దాస్ , మిద్ది శాంతి జ్యోతి అండర్ 19 బాలికలు విభాగం టి.సాయి సుదీక్ష, కె.రిషికా తులసి, ఎం మాండవ లినేషియా , ఎం.దర్శిక ఈ కార్యక్రమంలో పరిశీలకులు పద్మారావు, చీఫ్ రెఫరీ శంకర్, అసోసియేట్ చీఫ్ రెఫరీ రామచంద్ర రావు, ఎంపైర్లు బాబురావు, ఒతినేల్, ఎండి గౌస్, రామ్మూర్తి, కె.రవి, గంగారాం వివిధ పాఠశాలల ప్రతినిధులు, కోచ్,లు మేనేజర్లు, తల్లితండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు. చక్కటి ఆతిథ్యం అందించినటువంటి ఆల్ఫోర్స్ హై స్కూల్ యజమానానికి వివిధ పాఠశాలల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా తెలంగాణ

◆దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి ◆రాష్ట్రంలో “తోషిబా” రూ.347 కోట్ల పెట్టుబడి ◆రూ.177 కోట్లతో ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ ◆రూ.65 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్ ◆రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ యూనిట్

◆రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారం లోని తోషిబా ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రూ.347 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, సర్జ్ అరెస్టేర్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. “ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 -25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ” అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు...**

“2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆర్థిక సర్వే(2024 - 25) లెక్క తేల్చింది. ఈ డిమాండ్ ను అందిపుచ్చుకొని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ %ఌ% గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం” అని చెప్పారు.

**ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు...**

“బ్యాటరీలు, పవర్ కాంపోనెంట్స్, స్మార్ట్ గ్రిడ్స్ తదితర రంగాల్లో తోషిబా లాంటి దిగ్గజ సంస్థలను తెలంగాణాకు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు ఏర్పాటు చేయబోతున్నాం. స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం తోషిబా - తెలంగాణ ఆర్ అండ్ డీ హబ్ కు శ్రీకారం చుట్టబోతున్నాం. క్లీన్ టెక్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులకు తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ వేదిక ద్వారా జపాన్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సాదరంగా ఆహ్వానిస్తున్నా” అని అన్నారు.

**దుష్ప్రచారానికి ధీటైన సమాధానం తోషిబా...**

“కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి మన యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో నే అంతర్జాతీయ, జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నాం. కానీ.. కొందరు కావాలని పని గట్టుకొని వాటిని ఉత్తుత్తి ఎంవోయూ లు అంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విమర్శలకు ఈరోజు మేం కాదు, తోషిబా కంపెనీనే మీకు ధీటైన సమాధానం ఇస్తుంది. ఈ ఏప్రిల్ లో జపాన్ పర్యటనలో రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది” అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్డె, వలప్మెంట్ మంత్రి, తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో శ్రీకృష్ణ ఫీలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు కామారెడ్డి కృష్ణ మందిర్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు పాల్గొన్నారు గాంధారి మాజీ జెడ్పిటిసి తానాజీ రావు సోదరుడు సాయాబ్ రావు ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించినాడు . పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సత్యం , కిషన్ రావు, ఆనంద్ రావు, రాజశేఖర్, మాణిక్యరావు పాల్గొన్నారు.

**సదాశివ నగర్ జనంసాక్షి**



# సంతోషిమాత దేవాలయంలో వరలక్ష్మి వ్రతాలు, ప్రత్యేక పూజలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 08 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలోని సంతోష్ నగర్ లోని సంతోషి మాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ...శుక్రవారం రోజు తెల్లవారుజామున అభిషేకాలు, కుంకుమ అర్చనలు చేసి, అమ్మవారిని వేలాది పూలతో ప్రత్యేకంగా అలంకరించామని, గత 35 సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.